# రేపటి వెలుగు

- ఈరంకి ప్రమీలారాణి

మనిషిలోని ఆశలాగే సూర్యకిరణాలు ఉదయిస్తున్నాయి.

కలలు కనడంతో సరిపెట్టుకోక అవి నిజం చేసుకోవాలనే మనిషి ఆ కిరణాల్లాగే చురుగ్గా, సూటిగా, ఉత్సాహంగా ఉంటాడు.

తెలివి వచ్చినా లేవాలన్పించక బద్ధకంగా ఉన్నాడు శ్రీకాంత్.

మరొకరోజు వచ్చింది ఇందులో వింతేముంది అన్పిస్తోంది.

"లే..నాన్నా శ్రీకాంత్, తెల్లవారింది" నెమ్మదిగా అంటోంది తల్లి.

"నిద్రపోనీ దొరగారిని లేచి ఏం చెయ్యాలిట? ఉద్యోగాలు చెయ్యాలా? ఊళ్ళేలేలా?" అంటున్నాడు తండ్రి.

ఆ మాటలు విన్న శ్రీకాంత్‌కి నవ్వొచ్చింది. ఉద్యోగాలు అక్కర్లేదు. ఒక ఉద్యోగం చాలు. అది దొరకడం లేదు. ధాని కోసం ఊళ్ళేలక తప్పడం లేదు. తండ్రి ఇంకో పావుగంటలో ఆఫీసుకు బయలుదేరుతాడనగా లేచి కూర్చున్నాడు శ్రీకాంత్. అతను డిగ్రీ పాసయి ఏడాది దాటింది. కొన్నాళ్ళు ఒక ప్రయివేటు స్కూల్లో టీచర్‌గా చేశాడు. వాళ్ళిచ్చే జీతం, చేప్పే బండచాకిరీ రెండూ నచ్చక వదిలేశాడు.

"లేచావా... శ్రీకాంత్" తల్లి మరోసారి పిలవడంతో మొహం కడిగి, కాఫీ కోసం వంటింట్లోకి వెళ్లాడు.

"ఏమండీ పండగకి కావాల్సిన సరుకుల లిస్ట్ రాశాను. సాయంత్రం వచ్చేటప్పుడు తీసుకువస్తారా?" అంటోంది తల్లి.

"నాకెలా కుదురుతుంది? ఏదో టైంలో నువ్వే వెళ్ళు" అన్నాడాయన.

"అమ్మా ఆ లిస్ట్ నాకివ్వు నేను వెడతాను"

కాఫీ పూర్తిచేసి డబ్బు కోసం తండ్రి దగ్గరకు వెళ్లాడు. ఆయన డబ్బు ఇస్తూనే "క్రితంసారిలాగా సరకులు నూనె కలిపి తీసుకురావద్దు. రెండూ కలిశాయంటే చూశావుగా"

"అలాగే" తండ్రి మాటలు కొన్ని తనకు నచ్చవు. అయినా భరించాలి. ఆటోలో వస్తే అనవసర ఖర్చని తను సరుకులు సైకిలుకి పెట్టుకొచ్చాడు. నూనె డబ్బా మూత ఊడి సరుకులపై పడింది. సరుకులు పాడయ్యాయి. అందుకు ఈనెలరోజులుగా ఇదే విషయం గుర్తుచేస్తూ ఉంటాడు.

సంచి పుచ్చుకుని బయలుదేరాడు శ్రీకాంత్ బజారుకి. దసరా రెండురోజులే ఉండడంతో బజారంతా రద్దీగా ఉంది. రకరకాల కొత్త బట్టలు కొనేవాళ్లతో షాపులు కళకళలాడుతున్నాయి. తనకీ ఒక కొత్త జత కొనుక్కోవాలని ఉంది.

కానీ అందుకు మళ్లీ తండ్రి ముందు చేయి చాపాలి. అసలు ఈ సరుకులు కొనడానికే తండ్రిని డబ్బులు అడగడం ఇష్టం లేదు. ఈసారి పండుగకు తన డబ్బుతో సరుకులు కొంటే ఎంత బాగుంటుంది? శ్రీకాంత్ ఆలోచనల్లోనే డిపార్ట్‌మెంటల్ స్టోర్స్‌కి వచ్చేశాడు.

"మీరా బాగున్నారా? ఈమధ్య కన్పించకపోతే ఉద్యోగం వచ్చిందనుకున్నాను" గిరిజ పలకరిస్తోంది.

ఆమె కూడా ఒక నిరుద్యోగి. చాలా ఇంటర్వ్యూలలో కలిసింది. అలా పరిచయం.

"అబ్బో చాలా ఆశావహంగా ఆలోచిస్తున్నారే! నాకు ఉద్యోగం వస్తే మీకు చెప్పనా?"

ఇద్దరూ చెరో ట్రాలీ తీసుకుని కావలసిన సరుకులు అందులో వేసుకుంటున్నారు.

"ఏమిటండీ పండగ ఏర్పాట్లు?" అడిగాడు శ్రీకాంత్.

"ఏముంది? మధ్యాహ్నం మా పిన్ని జంతికలు చేయమంది. అలాగే లడ్డూలు. రాత్రి ఒక గంట కుట్టు మిషన్ మీద కూర్చుంటే మా లతకి డ్రెస్ కుట్టడం అయిపోతుంది. రేపు గదులు కడగాలి. ఎల్లుండేగా పండగ"

ఈ పనులేవీ ఆమె కోసం కాదు. కానీ ఆ చెప్పడంలో ఆ బరువు కన్పించడం లేదు బాధ్యత తప్ప.

"మరీ మీరు చీర..."

"ఆ...నాకెందుకండీ. ఇంట్లోనే ఉంటానుగా" గిరిజ అతనికి చెప్పి వెళ్ళిపోయింది.

బరువైన సంచి మోసుకుంటూ రోడ్డు మీద నడుచుకుంటూ వస్తోంది గిరిజ. దారికడ్డుగా దొర్లుకుంటూ ఒక పెద్ద బంతి. దాని వెనుకనే ఒక పాప పరుగెత్తుతున్నారు. ఎదురుగా ఉండే ఒక మేడలో నుంచి ఒకామె "బంటీ... బంటీ" అని అరుస్తోంది.

ఎదురుగా వచ్చే ఆటోను, పాపను గిరిజ చూసింది. పాపను పక్కకి లాగింది.

ఆటోవాడు తిట్టుకుంటూ వెళ్ళిపోయాడు.

మేడలో నుంచి ఒకావిడ వచ్చి పాపను దగ్గరికి తీసుకుంది.

"ఆవిడ చూడకపోతే ఏమయ్యేది? చెప్పిన మాట వినవు?" అంది కోపంగా.

"రండి కాస్త కాఫీ తీసుకు వెడుదురుగాని" అంది గిరిజతో.

"అబ్బే ఎందుకులెండి, ఈ ప్రక్కనే మా ఇల్లు. బయలుదేరి చాలా సేపయింది"

"అలాకాదు. అయిదునిముషాల్లో పంపించేస్తాను"

ఇంకా కాదంటే అహంకారంగా ఉంటుందని ఆమె వెనుక ఆ భవంతిలోకి వెళ్లింది గిరిజ.

"మిమ్మల్ని చాలాసార్లు చూశాను" అందావిడ మంచి నీళ్ళు ఇస్తూ.

"ఈ పక్కనే వల్లభాయ్ స్ట్రీట్‌లో ఉంటాం"

"అలాగా! మీ నాన్నగారేం చేస్తారు?"

"అమ్మా నాన్నా ఇద్దరూ లేరు. మా బాబాయ్ స్కూల్ టీచర్. నేను కాక వాళ్ళకి ఇద్దరు పిల్లలు"

"అలాగా! స్కూలుకి దసరా సెలవులు కదండీ ఈ పిల్లల్ని పట్టుకోవడం చాలా కష్టంగా ఉంది. వీళ్ల టీచర్ ఊరు వెళ్ళిందండి. ట్యూషన్ కూడా లేదు"

పనిపిల్ల తెచ్చిన కాఫీ గిరిజకి ఇస్తూ అందావిడ.

"ఇంటికొచ్చి చెప్పను అంటోందావిడ"

"ఇంత చిన్న పిల్లకి ట్యూషన్ పెట్టించారా? ఏం చదువుతోంది"

"రెండవ తరగతి, దీనికంటే పెద్దవాడు అయిదవ తరగతి"

"ఏమీ అనుకోకపోతే ఒక మాట, మీరే చెప్పవచ్చుకదా! ట్యూషన్ దేనికి?" అడిగింది గిరిజ.

"నేను తెలుగు మీడియంలో టెన్త్ చదివాను. చూస్తున్నారుగా మాది ఉమ్మడి కుటుంబం. పైగా వ్యాపారస్తులం. పిల్లలకి చదువు చెప్పే తీరిక ఎవరికీ ఉండదు"

తను ట్యూషన్ చెబితే బాగుంటుందా? తప్పేముంది...ఉద్యోగం కోసం ఎందరినో అడుగుతోంది.

"మీకు అభ్యంతరం లేకపోతే నేను ట్యూషన్ చెప్పొచ్చా?"

"మీరా?"

"అవును. నేను ఇంగ్లీష్ మీడియంలో డిగ్రీ పాస

య్యాను. మా ఇల్లు దగ్గరే కాబట్టి ఇంటికొచ్చి చెబుతాను. ఏమంటారు?"

"చాలా సంతోషం. మీరు చెబుతానంటే మా బావగారి పిల్లలు కూడా నేర్చుకుంటారు. మీకొక ఆరుగురు పిల్లలైనా దొరుకుతారు. ఇంటికి రాగలరుగా?"

"తప్పకుండా సాయంత్రం ఆరు నుండి ఎనిమిది వరకూ వస్తాను. ఏమంటారు?"

"అలాగే ...మీ జీతం?"

"మీ ఇష్టం"

ఆ మాటతో అవిదకు చాలా సంతోషం కలిగింది.



"అయిదువందలకు తక్కువకాదు సరేనా? ఆయనతో, మిగతావాళ్లతో చెప్పాలి కదా" అంది.

"అలాగే...వస్తాను"

గిరిజకు రోడ్డు మీద నడుస్తున్నట్టు లేదు. పూల రాశిపై కాలు పెట్టినట్టుగా ఉంది. అయిదువందలు... అయిదు వందలు... అవి పంచప్రాణాల్లాగా కనబడుతున్నాయి.

"అబ్బబ్బ ఏం పిల్లా! ఎక్కడికి పంపించినా తొందరగా రాదు కదా!"

ఇంటికి చేరేసరికి గిరిజ పిన్ని తిట్టుకోవడం వినిపిస్తోంది.

"వచ్చేశాను పిన్నీ. ఇదిగో నువ్విచ్చిన లిస్టు... సరుకులు, మిగిలిన డబ్బు.."

"అదేమిటే అసలైనదే మర్చిపోయావ్... పంచదారేదీ?"

"అయ్యో మర్చిపోయినట్టున్నాను. తెస్తానుండు"

"వెళ్ళమ్మా... వెళ్ళి రోడ్డు మీద తిరగడానికి నీకేదో కారణం ఉండాలి..."

గిరిజ మళ్ళీ డిపార్టమెంటల్ స్టోర్స్‌కి వెళ్లింది.

"మీరూ మళ్ళీ వచ్చారా?" అడుగుతున్నాడు శ్రీకాంత్.

అతను సరుకులు ఇంట్లో పెట్టి నూనె డబ్బా కోసం వచ్చాడు. తన ఆనందాన్ని ఎవరితోనైనా పంచుకోవాలనుంది గిరిజకి.

"పంచదార మర్చిపోయానండీ. అందుకే మళ్ళీ వచ్చాను"

"అసలైనది మర్చిపోయారు. పండుగ తియ్యగా ఎలా చేసుకుంటారండీ" నవ్వుతున్నాడు శ్రీకాంత్.

"పంచదార లేకపోయినా ఈసారి నాకు పండుగ తియ్యగానే ఉంటుందండీ. ఎందుకంటే నాకు ఉద్యోగం దొరికింది"

"ఏమిటి ఈ అరగంటలోనా? ఆశ్చర్యంగా ఉందే?"

జరిగిన విషయం చెప్పింది గిరిజ.

"కంగ్రాట్యులేషన్స్ అని మనస్ఫూర్తిగా అనలేకపోతున్నాను ట్యూషన్ చెప్పడం ఉద్యోగం ఎలా అవుతుంది"


"నాకంటే ఎక్కువ చదువుకున్న వాళ్ళు ఇంతకంటే చిన్నపనులు చేస్తున్నారు. వాళ్లింట్లో దాదాపు ఆరుగురు పిల్లలున్నారు. నెలకు అయిదు వందలు వచ్చినా మా పిన్నిని అడగక్కర్లేకుండా నా పోస్టల్ ఖర్చులు గడిచిపోతాయి"

శ్రీకాంత్ మాట్లాడలేదు.

"మాట్లాడరేం" అంది గిరిజ.

"ఏం మాట్లాడను? మన ఇద్దరికీ డిగ్రీ తప్ప పెద్ద క్వాలిఫికేషన్ లేదని తెలుసు. తల్లిదండ్రులు లేక మీరు, ఇద్దరు ఆడపిల్లలకి పెళ్ళిళ్ళు చేసి నిస్సహాయంగా ఉన్న మా నాన్నని నేను పెద్ద చదువు చదివించమని అడగలేం. అందువలన ఉన్నదానితో సరిపెట్టుకోవాలి"

"అంత నిరాశగా ఎందుకు మాట్లాడతారు శ్రీకాంత్. నేనే మగాడినై ఉంటే తోటమాలి, వాచ్‌మెన్, సేల్స్‌మెన్, సినిమాహాల్లో గేట్ కీపర్..ఇలా ఏదో ఒక ఉద్యోగంలో స్థిరపడేవాడిని... అయాం సారీ నేను మిమ్మల్ని వేలెత్తి చూపడం లేదు. కనీసం మనం కొంత సంపాదిస్తున్నామన్న తృప్తి కోసం ఇది పనికొస్తుంది. మళ్ళీ మౌనం వహిం



## ప్రముఖ పాత్ర

భూమిక ఇపుడు డేరింగ్ ఉమెన్ అన్పించుకుంటోంది. సల్మాన్‌ఖాన్‌తో కలిసి నటించడానికి తారలంతా వెనుకాడుతున్నా 'తేరేనామ్' చిత్రంతో సల్మాన్‌తో కలిసి నటించిన భూమిక ఇప్పుడు మళ్లీ అదే టీంతో నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. 'దిల్‌నే జిసే అప్నా కహా' చిత్రంలో ఆమె సల్మాన్‌తో కలిసి నటిస్తోంది. ఇదిలా ఉంటే ఆమె తెలుగు చిత్రం 'నా ఆటోగ్రాఫ్...' యావరేజ్ టాక్ రావడం ఆమెని కొంచెం నిరాశ పరిచిందని ఇండస్ట్రీ వర్గాలంటున్నాయి. అయితే హైదరాబాద్‌లో జరిగే వివిధ ఫంక్షన్లలో భూమిక ప్రముఖ పాత్ర పోషిస్తోంది.

చారేమిటి?"

"లేదు... ఆలోచిస్తున్నాను. ఇవన్నీ ఇంత సులువా అని"

"సులువు కాదు. అసాధ్యాలు కూడా కాదు"

"ఇందాక మీరు అడిగారే పండక్కి చీర కొనుక్కోలేదా అని. మా బాబాయ్‌ది కూడా అంతంత మాత్రం సంసారం. ఉన్న రెండు మూడు మంచిచీరలు ఇంటర్వ్యూలకి కట్టుకొస్తాను" శ్రీకాంత్‌కి వినడానికి బాధగా ఉంది.

మళ్ళీ గిరిజే అంది "శ్రీకాంత్‌గారూ సలహా ఇస్తున్నాను అని అనుకోకండి. ఏదో ఒకటి చెయ్యండి. అది చిన్నదైనా ఫర్వాలేదు. ఇంక నేను వెడతాను. తొందరగా ఇంటికి రాలేదని ఇందాకనే మా పిన్ని దీవిస్తోంది" అంటూ వెళ్లింది గిరిజ.

శ్రీకాంత్‌కి ఎటూ ఆలోచన తోచడం లేదు.

నిజమే. గిరిజ చేసిన సాహసం తను ఎందుకు చెయ్యలేకపోతున్నాడు. డిగ్రీ చదివానని గర్వమా?

ఉహూ ఇలా కాదు. ఏదో ఒక 'పని' వెతుక్కోవాలి.

* * *

"ఈసారి పంచదార మర్చిపోకుండా తీసుకువెళ్లండి" దీపావళికి సరకులు కొనడానికి వెళ్ళిన గిరిజ చిరపరిచితమైన స్వరం విని చప్పున వెనక్కి తిరిగింది. డిపార్ట్‌మెంటల్ స్టోర్స్‌లో సేల్స్‌మెన్‌గా శ్రీకాంత్.

ఆమె చాలా ఆశ్చర్యపోయింది.


"మీరు ఈ ఉద్యోగం.."

"మీరు ఆ రోజు చేసిన గీతాబోధ వృధా పోలేదు. అందుకే ఇక్కడ ఖాళీలున్నాయంటే వెంటనే జాయిన్ అయిపోయాను. మీ ఇంటికి వచ్చి స్వీట్స్ ఇవ్వాలని కోరిక. వస్తే అతి చనువు తీసుకున్నట్టు అవుతుందని..."

అతను పెద్ద క్యాడ్‌బరీస్ చాక్లెట్ తీసి ఇచ్చాడు.

గిరిజ నవ్వుతూ "థ్యాంక్స్" అని తీసుకుంది.

ఇంటికి వెడుతున్న గిరిజకు ఒకటే ఆలోచనలు... తను రోజూ ఆరుగురు పిల్లలకు రకరకాల పాఠాలు చెబుతూ ఉంటుంది. కానీ శ్రీకాంత్‌కి ఏదో ఆవేశంలో చెప్పిన పాఠం ఎంత తొందరగా ఫలితాన్నిస్తుందని తెలియదు. అయినా ఆరోజు తను ఎందుకంతలాగా అతనిని ఏదో ఒక పని చూసుకోవం న్నట్టు... ఓ....ఇంకా అర్థం కాలేదా మైడియర్ గిరిజా... అది రోడ్డు అయిపోవడం వలన, చేతులో సరుకులు ఉండిపోవడం వలన ఆగిపోయింది గానీ లేకపోతే చేతులతో మొహం కప్పుకొనేదే. అయినా మనసులో సిగ్గుకు మొహం దాచుకుంటే ఏం లాభం గిరిజా?




* * *

"అదేమిటి శ్రీకాంత్ ఆ అన్నం తినడం. సరిగా తిను" తండ్రీ, కొడుకు భోజనం చేస్తున్నారు. ఆ దీపావళికి తన సొంత సంపాదనతో సరుకులు తేవడం ఆనందంగా ఉంది శ్రీకాంత్‌కి.

"ఆ సేల్స్‌మెన్ ఉద్యోగంతోనే సరిపెడతావా? ఏవో జాబ్స్ పేపర్లలో పడుతున్నాయి. అప్లయి చేయకూడదు" తండ్రి అడుగుతున్నాడు.

"ఎందుకు నాన్నగారు ఇది బాగానే ఉందిగా?"

"ఏం బాగుంది. డిగ్రీ ఫస్ట్ క్లాసులో పాసయ్యావు. కంప్యూటర్ కోర్స్ సగం చేసి మానేశావ్. ఆ కోర్సు పూర్తిచేస్తే ఒక జాబ్ వస్తుంది"

"అవన్నీ ఎందుకు? ఉన్న ఊళ్ళో ఉద్యోగం. ట్రాన్స్‌ఫర్స్ ఉండవు"

"డిగ్నిటీ ఆఫ్ లేబర్ గురించి నాకు తెలుసు. కాబట్టి నేనేమీ అనుకోను. నీ విషయం తెలిసి మీ పెద్ద బావగారు కాస్త తేలిగ్గా మాట్లాడాడు"

"అనుకోనివ్వండి. మనం సమస్యల్లో ఉంటే ఆదుకోనివాళ్ళు మన విజయాలు చూసి విమర్శిస్తారు"

"అందుకని కూపస్థ మండూకంలాగా ఇదే పెద్ద జాబ్ అనుకుంటావా?" కోపంగా అన్నారాయన.

"ఏమండీ వాడిని భోజనం చెయ్యనివ్వండి"

"ఇప్పుడు వాడిని నేనేమన్నాను. మంచి ఉద్యోగం చూసుకోమనడం తప్పా!"

శ్రీకాంత్ ఏమీ మాట్లాడలేదు. అతనికి ఈ జాబ్ బాగానే ఉంది.

* * *

"శ్రీకాంత్... నిద్రలే నీకోసం ఎవరో అమ్మాయి వచ్చింది" గుసగుసగా నిద్రలేవుతోంది తల్లి.

అతనికి సోమవారం మధ్యాహ్నం సెలవు ఉంటుంది. శ్రీకాంత్ హడావిడిగా లేచాడు. చొక్కా వేసుకుని బటన్స్ పెట్టుకుంటూ ముందు గదిలోకి వచ్చాడు.

"ఓ మీరా... ఏమిటి ఇలా వచ్చారు?" గిరిజ ఇంటికి రావడం అతనికి చాలా ఆశ్చర్యంగా ఉంది.

"నేను బిఇడికి అప్లై చేస్తున్నాను. నా దగ్గర మరో అప్లికేషన్ ఉంది. మీరు చేస్తారేమోనని..." అడిగింది.

"బిఇడికా నాకు ఇంట్రెస్ట్ లేదండి. అయినా నిలబడ్డారేమిటి కూర్చోండి" అన్నాడు శ్రీకాంత్.

"అప్లయ్ చేయడానికి ఇంకా వారం రోజులు టైం ఉంది. మా ఫ్రెండ్ ఈ అప్లికేషన్ తెప్పించుకుంది. తనకి హఠాత్తుగా పెళ్ళి సెటిల్ అయింది. ఆ

దరఖాస్తు వృధా పోవడం ఎందుకని ఆలోచిస్తుంటే మీరు గుర్తొచ్చారు"

"నిజమే... కానీ ఈ జాబ్ బాగానే ఉంది"

"అందుకుని సేల్స్‌మెన్ ఉద్యోగంతోనే సరిపెట్టు కుంటారా?''

"అచ్చు మా నాన్నగారు అన్నట్టే అంటున్నారు"

"మరి...ఎవరైనా ఇలాగే అడుగుతారు"

"ఇప్పుడీ జాబ్‌లో నేను బాగానే వున్నానుగా.''

"నిజమే కావచ్చు. ఎదగడానికి అవకాశం వచ్చినప్పుడు ఎందుకు వదులుకోవాలి?''

"పోనిద్దురూ నాకు దీన్ని వదులుకోవాలని లేదు''

గిరిజ నిశితంగా చూసింది. మాట్లాడలేదు.

అతను ఇలా మాట్లాడి రెండు మంచి అవకాశాల్ని వదులుకుంటున్నాడు.

* * *

బిఇడి సగం కోర్సు పూర్తిచేసుకుని ఇంటికి వచ్చింది గిరిజ. ఎప్పుడైనా... ఊహూ చాలాసార్లు శ్రీకాంత్ గుర్తుకువస్తాడు. కానీ... కానీ అతని గురించి ఆలోచించాలంటే మనసుకు బాగులేదు ఇప్పుడు.

"మీరా... మీరేనా కాదు అనుకుంటున్నాను'' ఎదురుగా వచ్చి పలకరించాడు శ్రీకాంత్.

అనుకున్న చదువు చదవడం, ఇంట్లో ఉన్నంత పని లేకపోవడంతో గిరిజలో ఆత్మవిశ్వాసం, ఆకర్షణ రెండూ ఎక్కువయ్యాయి.

"ఎలా ఉన్నారు?'' అడిగింది గిరిజ.

"బాగానే ఉన్నాను. మీరు చాలా మారిపోయారు సుమండీ''

"అలాగా నాకేం కన్పించడం లేదే"

"అలా ఐస్‌క్రీం షాపు దగ్గర కూర్చుందామా?''

ఆమె తను కన్పించగానే గలగలా మాట్లాడుతుందని, కాలేజీ విశేషాలు చెబుతుందని అనుకుంటూ వచ్చాడు ఇన్నిరోజులు. గిరిజ అడిగినదానికి సమాధానం చెబుతోంది. ఎక్కువ చదువుతున్నానని అహంభావమా?...

"ఏమిటండీ భవిష్యత్ ప్రణాళికలు?'' అడిగాడు శ్రీకాంత్.

"ఏముంది? గవర్నమెంట్ జాబ్ వచ్చేలోగా ఏ ప్రయివేటు స్కూల్లోనో టీచర్‌గా చేరడమే"

"ఖాళీగా మాత్రం ఉండరు. చనువు తీసుకుని అడుగుతున్నాను అనుకోకండి. మరి పెళ్ళి...''

గిరిజకి బాధగా ఉంది. ఎదురుగా ఉన్నన్ని రోజులు తన మనసులో ఏముందో అతను గ్రహించలేదు. ఇప్పుడు చెబితే అర్థం చేసుకోగలడా?

"నా సంగతి సరే. మరి మీ పెళ్ళి...'' అడిగింది గిరిజ.

"ఆ విషయం మాట్లాడాలనే అన్పిస్తోంది గిరిజ. మీరేమీ అనుకోరుగా. అమ్మ చాలాసార్లు పెళ్ళి విషయం మాట్లాడుతోంది. మిమ్మల్ని ఒక మాట అడిగి...''

"మీ పెళ్ళికి నన్ను అడగడం దేనికి?''తెలియనట్టే అంది గిరిజ.

"అంటే నేను చెప్పాలనుకున్నది మీకింకా అర్థం కాలేదా?''

"అర్థమై నేనేం చెయ్యగలను"

"ఓ... మీకంటే తక్కువస్థాయిలో ఉన్నాననే...'' గిరిజ నవ్వేసింది.

"ఆరునెలల క్రితం ఇద్దరం ఒకేస్థాయి. అప్పుడు మీరు నన్ను అర్థం చేసుకోగలిగారా?

"అదేమిటి? మీరు చెప్పినట్టే ఒక జాబ్ చూసుకున్నాను''

"ఏదో ఒక జాబ్ చేయమంటే దానిలోనే ఉండిపోతారా?''

"ఇప్పుడు దీనికి ఏం తక్కువైందని కాదు. కానీ శరీరంలో శక్తి, మెదడులో తెలివి, చదువు...ఇవన్నీ ఒక యువకుడు సరుకులు పొట్లం కట్టడంలో ఆగిపోతే ఎవరికైనా బాధగా ఉంటుంది''

"నీతిగా చేసే ఏ పనీ తప్పుకాదని మీరే అన్నారు''

"అవును అన్నాను. కరెంట్ పోతే చీకటిలో ఉండలేక ఒక చిరుదీపం వెలిగించుకుంటాం. కరెంట్ వచ్చాక కూడా అయ్యో! ఆ దీపం నన్ను ఆదుకుంది అంటూ ఆ చిన్న దీపం వెలుగులోనే ఉండిపోతామా? అభివృద్ధి సాధించాలనే మనిషికి అంతే క్కడ. ఒడ్డు చేరాక కూడా పడవలోనే ఉండిపోతాను అన్నట్టుంది మీ మాటలు. అవన్నీ విడిచిపెట్టండి. మీ ఇంటికి నేనెప్పుడూ రాలేదు. అయినా బిఇడి చదువుతారనే ఆశతో వచ్చాను. అప్పుడైనా మీరు నన్ను అర్థం చేసుకున్నారా?''

"లేదు గిరిజా! అమ్మకి మీరు బాగా నచ్చారు. మనకి పెళ్ళి అయితే....''

"వద్దు...వద్దు. అలా ఊహించుకోకండి. మనం పెళ్ళి చేసుకుంటే ప్రతి చిన్న విషయానికి నేనే ఆలోచించవలసి వస్తుందేమో. వద్దు. నాకు నా ఆలోచనలు పంచుకునే వ్యక్తి కావాలి, ఆధారపడే వ్యక్తి కాదు'' గిరిజ వెళ్ళిపోయింది.

సాయంత్రం సూర్యకిరణాలు వేడిగాలేవు. ఉత్సాహంగా లేవు.

అయినా అవి రేపటి రోజును ఆశగా తీసుకువస్తాయి. ఆ నమ్మకం ఉంది గిరిజకి. ★

## గ్రీన్‌సిగ్నల్

''అవునమ్మాయ్. చాలారోజులుగా గ నిస్తున్నాను. పగలంతా రకరకాల చీరలు క తావ్. దీపాలు పెట్టే వేళకి పచ్చ చీర కట్టుక టావ్. ఏంటి సంగతి?'' ఆరాగా అడిగిం పక్కింటి బామ్మ.

''ఏంలేదు బామ్మా. మావారికి రైల్వే ఉద్యోగం కదా. గ్రీన్‌సిగ్నల్ మీదేకదా ఆయ కాన్సన్‌ట్రేషన్ అంతా. అందుకనే నేనూ ప చీర కట్టుకుని వుంటాను. ఆయన వచ్చేస ప్రశాంతంగా ఉంటారు కూడా'' వివరం చెప్పింది బామ్మగారికి.

**-వసుపులేటి సాయిలక్ష్మి** (నెల్లూర

## ఐకమత్యం

''మీరెప్పుడూ ఐకమత్యంగా ఉండాలి చెప్పాడు మాస్టారు.

''ఎప్పుడు కాకపోయినా ఒకచో మాత్రం ఐకమత్యంగా వుంటాం సార్ అన్నాడొక స్టూడెంట్.

''ఎక్కడ?'' ఆశ్చర్యంగా అడిగా మాస్టారు.

''పరీక్ష హాల్లో''

## ముందు చూపు

''నాకాబోయే అల్లుడికి ముందు చూ క్కువ'' చెప్పాడు విశ్వనాథం.

''అలాగా! నీకెలా తెలుసు?'' అడిగా రామనాథం.

''అమ్మాయికిచ్చే కానుకలన్నీ స్వీకర చినా టీవీ మాత్రం ఎంత బతిమిలాడినా తీ కోలేదు'' చెప్పాడు విశ్వనాథం.

**-కె.చంద్రకళ** (చెన్నై

